# నంబర్‌వన్ సీఎం కేసీఆర్..



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కామారెడ్డి నియోజకవర్గ మైనారిటీలు

- హోం మంత్రి మహమూద్ అలీ
- ముస్లిములు ప్రశాంతంగా ఉన్నది తెలంగాణలోనే..
- సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మైనారిటీ ఆత్మీయ సమ్మేళనంలో మహమూద్ అలీ

మాచారెడ్డి, నవంబర్ 5: దేశంలోనే నంబర్ వన్ సీఎం కేసీఆర్ అని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మైనారిటీ ఆత్మీయ సమ్మేళానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు నాలుగు మాత్రమే ఉండగా స్వరాష్ట్రంలో ప్రస్తుతం 204 ఉన్నాయని, ఇప్పటివరకు వాటి మీద రూ.3200 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. మైనారిటీలు విదేశీ విద్యనభ్యసించడానికి ప్రభుత్వం రూ.30లక్షలు ఇస్తున్నదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం బడ్జెట్‌లో కేటాయించనంతగా తెలంగాణ ప్రభుత్వం రూ.2200 కోట్లు కేటాయించి మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నదని అన్నారు. శాంతిభద్రతల నిర్వహణలో రాష్ట్రం ముందున్నదని, అందుకే దేశమంతా తెలంగాణ వైపు చూస్తున్నదని తెలిపారు.

**రేవంత్‌రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ఏజెంట్..**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆర్‌ఎస్‌ఎస్ ఏజెంట్ అని, ఆయనకు ముస్లిములంటే పడదని అన్నారు. బీజేపీని గెలిపించడానికే రేవంత్‌రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నాడని, ఆర్‌ఎస్‌ఎస్‌లో పని చేసిన రేవంత్ ముమ్మాటికీ బీజేపీకి కోవర్టుగా పనిచేస్తాడని అన్నారు. కామారెడ్డి నుంచి రేవంత్‌రెడ్డిని తరిమితరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ముస్లింలు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రం ఒక్క తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో ముస్లింను హోంశాఖ మంత్రి, మరో ముస్లిం సోదరుడు ముజీబుద్దీన్‌ను ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందని అన్నారు. ముస్లింలు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.




మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్‌అలీ, ఎంపీ బీబీపాటిల్, ఉర్దూ అకాడమీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్

## దేశం చూపు కామారెడ్డి వైపు..

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దేశం చూపు కామారెడ్డి మీద ఉన్నదని, సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని ప్రకటించినప్పటి నుంచి ప్రాధాన్యత సంతరించుకున్నదని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులని, రాబోయే కాలంలో కామారెడ్డి దశ మారనున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టబోతున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో షాదీఖాన కోసం స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని ముస్లిములు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. అనంతరం హోంమంత్రి మహమూద్ అలీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి దాదాపు 200మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, అబ్దుల్ సోహెల్, ఎంజీ వేణు, నల్లవెల్లి అశోక్, జమీర్, మాజిద్, ముస్తాక్‌హుస్సేన్, షేక్ అజీజ్, అబ్దుల్ ఖాన్, అజీజ్,సలీం, మునీర్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పద్మశాలీ కులస్తులు

# ఎంత మెజార్టీతో గెలిపిస్తే అంత అభివృద్ధి..



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రమణ, వేదికపై ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

## ఎమ్మెల్సీ రమణ

కామారెడ్డి, నవంబర్ 5: సీఎం కేసీఆర్‌ను ఎంత మెజార్టీతో గెలిపిస్తే కామారెడ్డిలో అంత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్సీ రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్శి కల్యాణ మండపంలో నియోజకవర్గంలోని పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమణ మాట్లాడుతూ సమాజంలో పద్మశాలీలకు గొప్ప గౌరవం ఉన్నదని, పద్మశాలీలు ఆరాధించే వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. కులవృత్తులు, చేతివృత్తులపై ఆధారపడేవారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో బతుకమ్మ చీరలను నేసేలా ఉపాధి కల్పించారని గుర్తుచేశారు. పద్మశాలీలకు రాజకీయంగా అనేక పదవులు ఇచ్చారని, అన్నిరంగాల్లో పద్మశాలీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ఉన్నారని తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం తనను పిలిచారని, నియోజకవర్గ అభివృద్ధిలో తనవంతు పాత్ర ఉంటుందని పేర్కొన్నారు.

**పద్మశాలీలకు సముచిత స్థానం : గంప గోవర్ధన్**

తొమ్మిదిన్నర సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, మలిదశ ఉద్యమంలో పద్మశాలీలు సైతం పెద్ద ఎత్తున పాల్గొన్నారని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. పద్మశాలీలకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని అన్నారు. త్వరలో పద్మశాలీల భవనం, కల్యాణ మండపానికి కృషి చేస్తానని తెలిపారు. కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద నాలుగేండ్ల క్రితం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పెట్టి అధికారికంగా ఆయన జయంతి నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. కామారెడ్డి అన్నిరకాలుగా అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌తోనే సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ మాటలకు మోసపోవద్దని సూచించారు. బీడీ కార్మికులు, టేకేదార్లకు పింఛన్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ పవర్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రాష్ట్ర నాయకుడు లక్ష్మీనారాయణ, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు సిరిగాధ లక్ష్మీనర్సింహులు, కార్యదర్శి ఐరేని నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు చాట్ల రాజేశ్వర్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం, నాయకులు సబ్బని కృష్ణహరి, క్యాతం సిద్ధిరాములు, అర్చన తదితరులు పాల్గొన్నారు.